# బ్యాంకింగ్

1. భారతీయ బ్యాంకుల్లో పురాతన 'ఔధ్ కమర్షియల్ బ్యాంక్' 1881లో ఎక్కడ స్థాపించారు?
   **జ: ఆగ్రాలో**

2. బ్యాంక్ ఆఫ్ హిందూస్తాన్ ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1770**

3. కేంద్ర బ్యాంకు స్థాపనను తొలిసారిగా సూచించిన కమిషన్?
**జ:రాయల్ కమిషన్ –1926**

4. ప్రపంచంలో మొదటి కేంద్ర బ్యాంకు?
**జ: RIKS బ్యాంక్ ఆఫ్ స్వీడన్, 1656**

5. బ్యాంక్ ఆఫ్ బాంబే ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1840**

6. ప్రపంచంలో మొదటి వాణిజ్య బ్యాంకు?
**జ:బ్యాంక్ ఆఫ్ వెనిస్**

7. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనమైన బ్యాంకులు?
**జ:బ్యాంక్ ఆఫ్ కలకత్తా, బ్యాంక్ ఆఫ్ బాంబే, బ్యాంక్ ఆఫ్ మద్రాస్**

8. భారత్‌లో ఒక రూపాయి ప్రామాణిక ద్రవ్యం ఎప్పటి నుంచి అమలులోకి వచ్చింది? **జ: 1835**

9. ఏ కమిటీ సూచన మేరకు ఇంపీరియల్ బ్యాంకు జాతీయం చేశారు?
**జ:ఆల్ ఇండియా రూరల్ క్రెడిట్ సర్వే కమిటీ**

10. షెడ్యూల్డ్ బ్యాంకులు అంటే?
**జ:ఆర్.బి.ఐ. చట్టం 1934, రెండో షెడ్యూల్‌లో నమోదైనవి.**

11. బ్యాంకింగ్ రెగ్యులేటింగ్ చట్టం ఏ సంవత్సరంలో తెచ్చారు? **జ: 1949**

12. రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేసిన సంవత్సరం? **జ: 1949 జనవరి 1**

13. అలహాబాద్ బ్యాంకును ఎప్పుడు జాతీయం చేశారు? **జ: 1969లో**

14. పారిశ్రామిక పరపతి రీఫైనాన్సింగ్ కోసం ఏర్పాటైంది?
**జ:భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంక్ (ఐడీబీఐ)**

15. ఐడీబీఐకి ప్రభుత్వరంగ వాణిజ్య బ్యాంక్ హోదా కల్పించిన సంవత్సరం?
**జ:2004 సెప్టెంబరు 28**

16. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధంగా 7 బ్యాంకులను ఏ సంవత్సరంలో ప్రా

రంభించింది? **జ: 1959లో**

17. రూపాయి నోటుపై ఎవరి సంతకం ఉంటుంది?

**జ:కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి**

18. బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది? **జ: ముంబైలో**

19. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ ఎక్కడ ఉంది?

**జ:హైదరాబాద్‌లో**

20. నాణేలను ముద్రించే ప్రదేశాలు?

**జ:ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, నోయిడా**

21. ఆధునిక కరెన్సీ నోట్ల ప్రెస్‌లు ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:కర్ణాటకలోని మైసూరు, పశ్చిమ బెంగాల్‌లోని సల్బాని.**

22. 2010 డిసెంబర్‌లో బహిరంగ మార్కెట్ చర్యల్లో భాగంగా ఎంత మొత్తం ప్రభుత్వ బాండ్లను ఆర్‌బీఐ కొనుగోలు చేసింది?

**జ:₹ 12,000 కోట్లు**

23. ఇండియన్ కాయినేజ్ (coinage) యాక్ట్ చేసిన సంవత్సరం? **జ: 1906**

24. బ్రాంజ్ కాయిన్ చట్టం ఎప్పుడు చేశారు?

**జ:1918లో**

25. పరపతి గుణకం నగదు నిల్వల నిష్పత్తితో ఏ సంబంధం కలిగి ఉంటుంది?

**జ:విలోమ**

26. నెపోలియన్ బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1800**

27. ఇతర పరిస్థితుల్లో మార్పు లేనంతవరకు, ద్రవ్యసప్లయ్‌లో పెరుగుదల దేనికి దారితీస్తుంది?

**జ:సమష్టి డిమాండ్ పెరుగుదలకు**

28. కరెన్సీనోట్లను ఎక్కడ ముద్రిస్తారు?

**జ:నాసిక్‌లోని సెక్యూరిటీ ప్రెస్‌లో**

29. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకును ఏర్పాటు చేసిన సంవత్సరం?

**జ:1990**

30. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ బ్యాంకుల్లో పెద్ద బ్యాంక్?

**జ:స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్**

31. రిజర్వ్ బ్యాంక్ జారీ చేసే ద్రవ్యాన్ని ఏమని పిలుస్తారు?

**జ:చట్టబద్ధమైన టెండరు ద్రవ్యం**

32. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు? **జ: 1694లో**

33. భారత్‌లో ప్రాచీన పారిశ్రామిక పరపతి సంస్థ? **జ: ఐఎఫ్‌సిఐ, 1948**

34. పరపతిని సృష్టించేవి?

**జ:వాణిజ్య బ్యాంకులు**

35. రిజర్వ్ బ్యాంక్ ముద్రించిన మొదటి కరెన్సీ నోటు, రిజర్వ్‌బ్యాంక్ ముఖ్యవిధి?

**జ:₹5, పరపతి నియంత్రణ**

36. లీడ్‌బ్యాంక్ పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం? **జ: 1969**

37. ప్రైవేటు రంగ బ్యాంకుల్లో అనుమతించే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి? **జ: 74 శాతం**

38. 'అగ్రికల్చర్ ఫైనాన్స్ అండ్ క్రెడిట్ ఫ్లో'కు సంబంధించి ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు? **జ: ఎస్. జనార్థన్ రెడ్డి**

39. 1975 అక్టోబర్ 2న ఏర్పాటైన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎన్ని? **జ: 5**

40. ప్రాథమిక డిపాజిట్లు అంటే?

**జ:ప్రజలు లేదా సంస్థల నుంచి బ్యాంకులు ఆకర్షించే నగదు డిపాజిట్లు**

41. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకాన్ని కేంద్రబ్యాంక్ ప్రారంభించిన సంవత్సరం?

**జ:1995 జూన్ 14**

42. నాబార్డ్ ప్రధాన విధి?

**జ:రీఫైనాన్సింగ్ సౌకర్యం కల్పించడం**

43. 1991లో బ్యాంకింగ్ రంగ సంస్కరణలపై ఏర్పాటైన కమిటీ? **జ: నరసింహం**

44. వాణిజ్య బ్యాంకుల ఉత్పన్న డిపాజిట్లకు ఆధారం?

**జ:ప్రాథమిక డిపాజిట్లు**

45. భారత్‌లో ఎక్కువ శాఖలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ బ్యాంకు?

**జ:స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్**

46. పరపతి గుణకాన్ని ఏమని పిలుస్తారు?

**జ:ద్రవ్య గుణకం**

47. యూనిట్ బ్యాంకింగ్ ఏ దేశంలో ప్రఖ్యాతి గాంచింది? **జ: అమెరికా**

48. బ్యాంకుల్లో వినియోగదారుల సేవల మెరుగుదల కోసం చర్యలు సూచించడానికి ఏర్పాటైన కమిటీ?

**జ:గోయ్‌పోరియా కమిటీ**

49. భారత్‌లో కనిష్ఠ నిల్వల పద్ధతి ద్వారా కరెన్సీ ముద్రణ ఏ సంవత్సరం నుంచి జరుగుతోంది? **జ: 1956**

50. బ్యాంక్ ఆఫ్ జపాన్ ఏర్పాటైన

సంవత్సరం?

**జ:1882**

51. ఫైనాన్షియల్ మార్కెట్లపై పర్యవేక్షణకు 2005లో రిజర్వ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్?

**జ:ఫైనాన్షియల్ మార్కెట్ డిపార్ట్‌మెంట్**

52. బ్యాంక్ ఆఫ్ స్పెయిన్ ఏర్పడిన సంవత్సరం? **జ: 1856**

53. రిజర్వ్‌బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం వాణిజ్య బ్యాంకులిచ్చే పరపతిలో ప్రాధాన్యతా రంగ వాటా? **జ: 40 శాతం**

54. అసంఘటిత రంగానికి రుణాలు నియంత్రించే చర్యల్లో భాగంగా ఏర్పడిన కమిటీ?

**జ:ఎస్.సి.గుప్తా కమిటీ**

55. రెపో రేటు అంటే?

**జ:రిజర్వ్ బ్యాంక్ వాణిజ్య బ్యాంకులకిచ్చే స్వల్పకాలిక రుణాలపై ఉండే వడ్డీ రేటు**

56. ద్రవ్యోల్బణ కాలంలో ఆర్.బి.ఐ. బహిరంగ మార్కెట్ చర్యల్లో భాగంగా?

**జ:ప్రభుత్వ సెక్యూరిటీలను బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది.**

57. పరపతి నియంత్రణలో భాగంగా వినియోగదారుని పరపతి నియంత్రణ ఏ విధమైన నియంత్రణ సాధనం?

**జ: గుణాత్మక పరపతి నియంత్రణ సాధనం**

58. బ్యాంక్ ఆఫ్ జర్మనీ ఏర్పడిన సంవత్సరం?

**జ:1875**

59. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ స్థాపించిన సంవత్సరం? **జ: 1988**

60. ఆర్.బి.ఐ ప్రస్తుత గవర్నర్?

**జ:డి. సుబ్బారావు**

61. వాణిజ్య బ్యాంకులు వేటిద్వారా పరపతి సృష్టిస్తాయి? **జ: ఉత్పన్న డిపాజిట్లు**

62. మొదటి రుణ రికవరీ ట్రిబ్యునల్ ఎక్కడ ఏర్పాటు చేశారు? **జ: కోల్‌కతాలో**

63. విదేశీ శాఖలున్న భారత బ్యాంకులు బేసల్-2 నియమాలు ఎప్పటి నుంచి పాటిస్తున్నాయి? **జ: మార్చి 31, 2008**

64. భారతీయ బ్యాంకులకు శాఖలు అధికంగా ఉన్న దేశం? **జ: ఇంగ్లండ్**

65. ద్రవ్య సప్లయ్‌లో పెరుగుదల దేనికి దారితీస్తుంది?

**జ:సార్థక డిమాండ్ పెరుగుదల, ధరల పెరుగుదల, వడ్డీరేటు తగ్గుదల**

66. రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్‌లో సెక్యూరిటీలను విక్రయించినపుడు...?

**జ:వాణిజ్య బ్యాంకుల నగదు నిల్వలు తగ్గుతాయి**

67. ప్రాధాన్యతా రంగ పరపతిని 40 నుంచి 10 శాతానికి తగ్గించాలని సిఫార్సు చేసిన కమిటీ?

**జ: నరసింహం కమిటీ**

68. రికవరీ కాని రుణాలు ఎక్కువగా ఉన్న బ్యాంకు?

**జ:స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

69. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్ ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1814**

70. విదేశాల్లో ఎక్కువ శాఖలున్న భారతీయ బ్యాంక్? **జ: బ్యాంక్ ఆఫ్ బరోడా**

71. విశాల ద్రవ్యమని దేనికి పేరు?

**జ:**$M_3$

72. టైమ్ డిపాజిట్లు ద్రవ్యరాశి కొలమానంలో భాగంగా దేనిలో కలిసి ఉంటాయి?

**జ:**$M_3$**లో**

73. 'చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని తరిమేస్తుంది' అని చెప్పే సిద్ధాంతం?

**జ:గ్రేషమ్ సిద్ధాంతం**

74. బ్యాంకు రేటు అంటే?

**జ:వాణిజ్య బ్యాంకుల బిల్లులను కేంద్ర బ్యాంకు డిస్కౌంట్ చేసే రేటు**

75. బహిరంగ మార్కెట్ చర్యలను నిర్వహించేది? **జ: కేంద్ర బ్యాంకు**

76. $M_1$ కొలమానంలో పొదుపు డిపాజిట్లు భాగంగా ఉండకపోవడానికి కారణం?

**జ:అవి మారకపు సాధనంగా ఉపకరించవు కాబట్టి**

77. ఎగ్జిమ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1982**

78. స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్రను ఎస్‌బీఐలో ఎప్పుడు విలీనం చేశారు?

**జ:2007 జూన్‌లో**

79. ఆర్‌బీఐ చట్టం- 1934, రెండో షెడ్యూల్‌లో లేని బ్యాంకులను ఏమంటారు?

**జ:నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు**

80. జాతీయ సంపదకు భద్రత కల్పించేది?

**జ:రిజర్వ్ బ్యాంక్**

81. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో విలీనమైన బ్యాంక్?

**జ:న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

82. ద్రవ్యోల్బణ కాలంలో కేంద్ర బ్యాంకు రెపోరేటును? **జ: పెంచుతుంది**

83. కనిష్ట నిల్వల పద్ధతి అంటే?

**జ:కరెన్సీ నోట్ల ముద్రణకు కేంద్ర బ్యాంకు అవలంభించే విధానం**

84. ఆంధ్రాబ్యాంకు జాతీయం చేసిన సంవత్సరం? **జ: 1980 ఏప్రిల్ 15**

SAKSHI

85. భారత్‌లో ప్రైవేటు బ్యాంకింగ్ రంగంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్థానం?

**జ:రెండోస్థానం**

86. భారత కంపెనీల చట్టం ఎప్పుడు చేశారు?

**జ:1956లో**

87. అంతిమ రుణదాతగా ఎవరిని వ్యవహరిస్తారు? **జ: రిజర్వ్‌బ్యాంక్‌ను**

**గ్రూప్-2, 2008లో అడిగిన ప్రశ్నలు**

1. భారత్‌లో అతిపెద్ద వాణిజ్య బ్యాంకు?

**జ:స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా**

2. 2005-06లో భారతదేశానికి అధిక మొత్తంలో నిధులకు మూలం?

**జ:ప్రపంచ బ్యాంకు**

3. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించని కరెన్సీ నోటు?

**జ:ఒక రూపాయి నోటు**

SAKSHI